keratam.in
కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్
www.digital.keratam.in
ఆదివారం, 06 ఆగష్టు 2023


కఠోర శ్రమ మాత్రమే న్యాయవాది

## విజయానికి మార్గం



3

ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని

# ప్రభుత్వం గుర్తించాలి

- 16 ఏండ్లుగా సేవలందిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- రెండో ఏఎన్ఎంలకు అన్యాయం చేస్తూ విడుదలచేసిన ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

పదహారేండ్లుగా అరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించి తమ డిమాండ్లు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా భారిన పడి మత్యువాతపడ్డారన్నారు. రెండో ఎన్ఎంలు తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. తమను క్రమబద్ధీకరించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఇటీవల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడితే రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన సమాదానం చెప్పకుండా అరెస్టులకు పాల్పడిందని, న్యాయపోరాటం చేస్తున్న మహిళలను నిర్భందాలకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం టిపిపిఎస్సి ద్వారా విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలో రెండో ఏఎన్ఎంలకు వెయిటేజ్ తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని, వీరికి వ్యతిరేకంగా విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు జిపి కార్యదర్శులను క్రమబద్ధీకరించి, మిడ్డేమీల్స్, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల పట్ల ఎందుకు వివక్షత చూపుతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, రెండో ఏఎన్ఎంలు ప్రియాంక, వీరమ్మ, అరుణ, కోశల్య, జీజా బాయి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## జెడ్పీ జిపిఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- పెండింగ్లో ఉన్న పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలి
- జడ్పీ జిపిఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య
- జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన

2


3

## చిల్డ్రన్ పార్క్ ను అమరవీరుల స్మృతివనంగా ప్రకటించాలి

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

# హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షురాలిగా పద్మ

- నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ
- అభినందనలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవిలత



# జెడ్పి జిపిఎఫ్ సమస్యలు
# వెంటనే పరిష్కరించాలి

- పెండింగ్లో ఉన్న పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలి
- జడ్పీ జిపిఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య
- జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన



**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు జడ్పి జిపిఎఫ్ సమస్యల పరిష్కారం కొరకు నిరసన ప్రదర్శన నిర్వహించుట జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య,జిల్లా అధ్యక్షులు బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ మాట్లాడుతూ సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని, పెండింగ్లో ఉన్న లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2006-07 నుండి 2021-22 వరకు జడ్పీ జిపిఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన 2742 కోట్ల రూపాయల వడ్డీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జడ్పీ జిపిఎఫ్ ఖాతాలలో మిస్సింగ్ క్రెడిట్‌గా ఉన్న సుమారు 1000 కోట్ల రూపాయలను సరిచేసి ఉపాధ్యాయుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.




2006-2013 వరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు జెడ్పి వారు చెల్లించిన బూస్టర్ స్కీం బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలని, 2013-14 నుండి నేటి వరకు మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బూస్టర్ స్కీం నిధులు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. లోన్లు పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ మంజూరి చేసిన వెంటనే వ్యక్తిగత ఖాతాలనుండి తగ్గిస్తున్నారని, కానీ జమ చేయడానికి సుమారు 6 నెలల నుండి 12 నెలల కాలం పడుతుందని, ఈ మధ్య కాలానికి వడ్డీ లెక్కించి ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులు ఫ్లెక్సీ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా,జోగా రాంబాబు, టి.సత్తిబాబు,జిల్లా కార్యదర్శులు బి.రమేష్, బి.బాలు, జిల్లా హెచ్ఎంల ప్రతినిధి కె.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, పి.రామనాథం, బి.వి.ఎల్ కుమార్, డి.సుధాకర్, బి.లింబ్యా, కే.నరసయ్య, డి.వీరన్న, సత్యనారాయణ, డి.పద్మ, డి.రమాదేవి, గోగ్గల సమ్మయ్య, టి.ఇమ్మానుయేల్, టి.శ్రీనివాస్, సర్వేశ్వరరావు, దేవదాస్, హరి సింగ్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, రాఘవులు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షురాలిగా పద్మ

- నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ
- అభినందనలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవిలత




**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా భూక్య పద్మను ఎంపిక చేశారు. హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ, వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి లత ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలో హ్యూమన్ రైట్స్ ఆఫీసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన మహిళా కమిటీని ఎంపిక చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు. నూతన కమిటీ ఎన్నికైన వారిలో తెలంగాణ రాష్ట్ర మహిళలు సెక్రెటరీ బండి విజయ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పద్మ, భద్రాది కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ ఇందిరపు యశోద ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ ఎంపిక కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సింగంపల్లి అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు రోహన్ శర్మ హాజరైనారు. ఎన్నికైన నూతన కమిటీని హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ, వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి లత తదితరులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల మేరకు తూ.చ తప్పకుండా పాటిస్తూ.. నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు శక్తి వంఛన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తరపున మానవులకు ఉండే హక్కులపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తామని తెలియజేశారు.






## దివంగత కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మల్లిఖార్జున్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

మాజీ కేంద్ర మంత్రి, దివంగత డాక్టర్ మల్లికార్జున్ గౌరవార్థం ఆయన 82వ జయంతి సందర్భంను పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు, కె. కేశవరావు, మాజీ మంత్రి, బీజేపీ, జాతీయ ఉపాధ్యక్షులు, డి.కె. అరుణ, మాజీ పార్లమెంట్ సభ్యు డు వివేక్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్, మహబూబ్ నగర్ డీసీసీ మాజీ అధ్యక్షుడు ఒబ్కెదుల్లా కొత్వాల్, వ్యాపారవేత్త బాల్కి రెడ్డి, ఎక్స్-డిసిసి భగవత్ రావు, బీజేపీ నాయ కులు కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దివంగత డాక్టర్ మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, కుమారుడు మను మల్లికార్జున్ కూడా హాజరైనారు.

## పీఏడీఈ తనిఖీని విజయవంతంగా పూర్తి చేసిన గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్, ఇంక్.

**హైదరాబాద్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**



అమెరికా వర్జీనియాలోని చాంటిల్లీలో ఉన్న గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్, ఇంక్. (జీపీఐ) కంపెనీ పూర్తి యాజమాన్యంలోని విదేశీ అనుబంధ సంస్థ, యున్కెటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డిఎ) యొక్క పోస్ట్-మార్కెటింగ్ ఆడ్వర్స్ డ్రగ్ ఎక్స్‌పీరియన్స్ (పీఏడీఈ)ను గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్‌తో సహా యున్కెటెడ్ స్టేట్స్‌లోని తన అన్ని సంస్థల తనిఖీని విజయవంతంగా పూర్తి చేసిందని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. తనిఖీ జీరో అబ్జర్వేషన్‌తో ముగిసింది. గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్.(జీపీఐ)లో 2023 జూల్కె 31 నుండి 2023 ఆగస్టు 03 వరకు తనఖీ నిర్వహిం చబడింది. గ్రాన్యూల్స్ యొక్క పీఏడీఈ నిఘా, రసీదులు, మూల్యాంకనాలు, ప్రపంచవ్యాప్తంగా విక్రయించబడిన ఔషధ ఉత్పత్తుల కోసం ప్రాసెసింగ్ మరియు రిపోర్టింగ్ సిస్టమ్‌ను ఈ ఇనస్పెక్షన్ కవర్ చేసింది. ఇది మార్చి నుండి గ్రాన్యూల్స్ ఇండియా యొక్క నాల్గవ ఎఫ్‌డీఏ ఆడిట్ జీరో అబ్జర్వేషన్స్ - అత్యధిక స్థాయి రోగుల భద్రత మరియు ఉత్పత్తి నాణ్యతను నిర్ధారించ డంలో గ్రాన్యూల్స్ ఇండియా యొక్క తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనం.

**గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి (బిఎస్ఇ : 532482, ఎన్ఎస్ఇ : గ్రాన్యూల్స్)**

గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది, ఇది హైదరాబాదులో తన ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ఉత్పత్తి ప్రక్రియ యొక్క వివిధ దశలలో ప్రత్యక్ష యాజమాన్యం ద్వారా తన కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నటువంటి భారతీయ ఔషధ సంస్థ, ఇది అత్యుత్తమ-తరగతికి చెందిన సౌకర్యాలు మరియు కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత మరియు కస్టమర్ సేవల పట్ల నిబద్ధతను కలిగి ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపిఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పిఎఫ్ఐలు) మరియు ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్‌డిలు) నుండి మొత్తం విలువ గొలుసుకట్టు తయారీ కలిగిన ప్రపంచంలోని అతి కొద్ది ఫార్మా కంపెనీలలో మేము కూడా ఉన్నాము. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్ మరియు యూకె వ్యాప్తంగా కార్యాలయాలతో 80o దేశాలకు విస్తరించి ఉన్న ప్రపంచ ఉనికిని కలిగి ఉన్న నియంత్రిత మరియు పాక్షిక-నియంత్రిత మార్కెట్‌లలోని 300%+% వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి 7 ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి, వాటిలో 6 భారతదేశంలో, 1 యూఎస్ఏలో ఉన్నాయి మరియు యూఎస్ ఎఫ్‌డిఎ, ఇడిక్యూఎమ్, ఇయు జిఎమ్‌పి, సిఒఎఫ్ఇపిఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్ఓ జిఎమ్‌పి, టిజిఎ, కె ఎఫ్‌డిఎ, డిఇఎ, ఎమ్‌సిసి మరియు హెచ్ఎఎల్ఎల్ నుండి రెగ్యులేటరీ అనుమతులు ఉన్నాయి.

## కఠోర శ్రమ మాత్రమే న్యాయవాది

# విజయానికి మార్గం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్

**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

న్యాయవాది విజయానికి, ప్రగతికి, కఠోరమైన శ్రమ చేయటం ఒక్కటే మార్గమని, దీనికి ప్రత్యామ్నాయం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఐ.ఎం.ఏ. హాలులో శనివారం జరిగిన న్యాయవాద కార్యశాల ప్రారంభ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి కార్యశాలను ప్రారంభించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగిస్తూ న్యాయవాదులు వృత్తిలో మెళుకువలు మెరుగుపర్చుకోటానికి ఈ కార్యశాల ఉపయోగపడుతుందని ఆశించారు. జిల్లాలోని న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిత్యం మారుతున్న సమాజంలో మారుతున్న చట్టాలకు అనుగుణంగా న్యాయవాదులు తమ జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తాజా పర్చుకోవాలని ఆయన ఉపదేశించారు. ఈ సభలో ఐ.ఎల్.పి.ఎ. బాధ్యులు శాంసన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాధాకృష్ణ, ఇల్లెందు బార్ అసోసిమేషన్ అధ్యక్షులు మామిడి సత్యప్రకాష్, మణుగూరు ఉపాధ్యక్షురాలు సి.హెచ్.సరస్వతి, భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు బండారు అరుణ్ చంద్, తదితరులు ప్రసంగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సాహు సంతోష్ లాల్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్, మహిళా ప్రతినిధి ఎ.మనోరమ, కార్యక్రమ నిర్వాహకురాలు ఎస్. భానుప్రియ తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. నాగరాజు చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత న్యాయవాది పి.పి. విఠల్ స్వాగతం పలుకగా, కాసాని రమేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల శనివారం, ఆదివారం రెండు రోజులు నిర్వహించబడుతున్నది.













## చిల్డ్రన్ పార్క్ ను అమరవీరుల

# స్మృతివనంగా ప్రకటించాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ తొలి దశ,మలిదశ ఉద్యమంలో కొత్తగూడెం ప్రాంతం.. మరీ ముఖ్యంగా సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలలో పాల్గొన్నారని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరుల మృతికి చిహ్నంగా కొత్తగూడెం బస్టాండ్ వద్ద గల చిల్డ్రన్స్ పార్కును అమరవీరుల స్మృతివనంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ శ్రేణులతో కలిసి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ 1969వ సంవత్సరంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కొత్తగూడెంలో ఇద్దరు వ్యక్తులు అమరులయ్యారని గుర్తు చేశారు. అదేవిధంగా మలిదశ ఉద్యమంలో సైతం కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం చిరస్మరణీయమైన పోరాటాలు చేసిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కోసం సింగరేణి యాజమాన్యం ఏదైనా ఒక కార్యచరణ రూపొందిస్తే బాగుంటుందని వేచి చూశామని అలాంటిదేమీ జరగకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలి ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్షను తమ ఆత్మ బలిదానాలతో ప్రపంచానికి చాటిన అమరవీరుల త్యాగాలను మరిచిపోవద్దని అన్నారు. తొలి,మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు సరైన నివాళులు అర్పించాలంటే కొత్తగూడెంలోని చిల్డ్రన్స్ పార్క్‌ను అమరవీరుల స్మృతివనంగా ప్రకటించడంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జీఎం వెల్ఫేర్ బసవయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,సాయి,జిల్లా కార్యదర్శులు మాలోత్ వీరు నాయక్,చెనిగారపు నిరంజన్ కుమార్,సిద్దంకి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ తొలిదశ ఉద్యమ సమయంలో జరిగిన పోలీసు కాల్పుల్లో దస్తగిరి,రామ్ చందర్ ప్రాణాలు అర్పించిన రోజును పురస్కరించుకుని శనివారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీసు నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు..అనంతరం అక్కడ ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో 1969 ఏడాదికి ప్రత్యేక స్థానం ఉందని,పెద్దమనుషుల ఒప్పందంను గాలికొదిలేయడంతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నిప్పు రాజుకుందని,నాటి ఆంధ్రపాలకుల వివక్షకు వ్యతిరేకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచ లోని విద్యుత్ థర్మల్ కేంద్రంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం కనీసం అసెంబ్లీలో ఈ రోజు అమరులకు నివాళి అర్పించలేని దీనస్థితిలో ఉందని మండిపడ్డారు..మలిదశ ఉద్యమంలో దాదాపు 1600 మంది ప్రాణాలు కోల్పోయినా ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఎటువంటి జాబితా లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు...అమరుల త్యాగాలతో ఏర్పాటు అయిన రాష్ట్రంలో వారి ఉనికిని లేకుండా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు..తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తొలి ప్రాధాన్యత అమరుల కుటుంబాలకేనని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,బుక్యా శంకర్,నీల,కవిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.